# మనసుల లోతులు

సూర్యదేవర రవికుమార్

మార్గశిర మాసం తొలి పక్షం. వెన్నెలతో ప్రారంభమై చీకటితో తెల్లవారుతున్నాయి రాత్రులు. దీపావళికి ముందే ద్వీపాంతరాలు దాటిన వర్షాల్తో డెల్టా రైతుల కోతల కుప్పల కార్యక్రమాన్ని నిరాటంకంగా కొనసాగిస్తున్నాయి. ఆరుగాలం పడ్డ పాటుకు ఫలితాన్ని అంచనా వేసుకొంటోంది రైతాంగం. నాగుల చవితినాడు పుట్టి పెరుగుతున్న చలిబిడ్డఌ ఇంకా నవయౌవనుడు కాలేదు. ధాన్యలక్ష్మిని ఆహ్వానించటానికి పల్లె పడుచులు పోటీ పడుతుంటే సంక్రాంతి సంబరాలకు సమాయత్తమౌతోంది పల్లెటూరి యువత.

బస్తీకి కొద్ది దూరంలోనే ఉన్న ఆ పల్లెటూరిలో పల్లెటూరి సంస్కృతీ సంప్రదాయాలు క్రమంగా కనుమరుగౌతూ బస్తీ జీవన విధానం చోటు చేసుకుంటున్నది. ఇదివరలో ఉదయము, సాయంత్రము మాత్రమే వచ్చి వెళ్ళే బస్సు ఇప్పుడు రోజుకు ఎనిమిది సార్లు వచ్చి వెళుతోంది. పిల్లల చదువుల వంకనో, వ్యాపారమనో, ఉద్యోగమనో ఆ ఊరిలోని ఎన్నో కుటుంబాలు మకాంను బస్తీకి మార్చేశాయి. మిగిలిన కుటుంబాలు తరతరాలుగా చేసుకుంటున్న కులవృత్తుల్ని వదులుకొని క్రొత్త బ్రతుకు బాటలో నడిచే దానికి మన సొప్పక, కుల వృత్తులు పెరిగే అవసరాలను తీర్చలేక పోయినా గత్యంతరం లేక వాటినే అంటి పెట్టుకొని అసంతృప్తి జీవితాలను వెళ్ళబుచ్చుతున్నాయి. ఇటువంటి అనేక కుటుంబాలలో కోటయ్య గారిది ఒకటి.

కోటయ్య గారికి పదెకరాల మాగాణీ భూమి ఉంది. ఇద్దరు మగపిల్లలు, ఒక ఆడపిల్ల ఆయన సంతానం, పెద్దవాడు గుంటూరులో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. చిన్నవాడు ఊరికి రెండు మైళ్ళ దూరంలో ఉన్న హైస్కూల్లో పదో తరగతి చదువుతున్నాడు. ఆడపిల్ల కూడా అదే హైస్కూల్లో ఆరో తరగతిలో ఉంది.

కోటయ్య గారు ఆ రోజుల్లో స్కూల్ ఫైనల్ తప్పి తండ్రి చేతి కిందపడి వ్యవసాయానికి అంకితమై నాడు. అప్పటికి అతని అన్న రామారావు బి. ఏ. చదువుతున్నాడు. తమ్ముడు మురళి తొమ్మిదో తరగతిలో ఉన్నాడు. అందరి కన్నా పెద్దదైన అక్క పెళ్ళయి కాపురానికి వెళ్ళింది. అప్పటి దాకా ఆ వ్యవసాయాన్ని ఒంటరిగా ఈడ్చుకు వస్తున్న కోటయ్య గారి తండ్రి రామయ్య తన ముగ్గురు కొడుకులలో ఒకడినైనా వ్యవసాయంలో తన చేతి కింద ఉంచుకొంటేనే గాని ఇక బండి సాగదని నిశ్చయించుకొని స్కూల్ ఫైనల్ తప్పాడనే వంకతో కోటయ్యను వ్యవసాయంలోకి లాక్కున్నాడు.

రామయ్య గారికి మొత్తం పాతిక ఎకరాల ఆస్తి. అందులో అయిదెకరాలు కూతురికి కట్నంగా ఇచ్చాడు. కొడుకుల పెళ్ళిళ్ళయిన కొంత కాలం దాకా మిగిలిన పొలంలో బొర్రె పడలేదు. తను ఉద్యోగం చేసుకుంటున్న గుంటూరులో స్థలం కొని ఇల్లు కట్టుకోవాలనే నెపంతో ఆస్తి పంపకాలను, చేయించి తన వాటా ఆస్తిని క్రమంగా అమ్మేశాడు రామారావు. అందులో కొంత కోటయ్య తీసుకున్నాడు. మురళి పశువుల డాక్టరుగా ఉద్యోగం చేస్తూ తన వాటాలో కొంత అమ్మి మిగిలిన దాన్ని అన్న కోటయ్యకే కౌలు కిచ్చాడు. రామయ్య గారు చనిపోతూ తను ఉంచుకొన్న రెండెకరాలు కోటయ్యకే ఇచ్చి వెళ్ళాడు. అన్నదమ్ములిద్దరూ చక్కగా చదువుకొని ఒల్లలయకుండా ఉద్యోగాలు చేసుకుంటుంటే తను ఈ మట్టిలో కొట్టు కోవటం తలుచుకొంటే ఎంతో బాధగా అసంతృప్తిగా ఉంటున్నది కోటయ్యగారికి. కనీసం తన పిల్లలనైనా బాగా చదివించి వాళ్ళనైనా ఉద్యోగస్థుల్ని చేయాలని గట్టిగా అనుకొన్నాడు

ఆ మాటే ఒకసారి భార్యతో అంటే 'ఈ పల్లెటూళ్ళో ఉండి చదివితే పిల్లలు ఏం పైకొస్తారు? మీరీ పొలం పని వదిలించుకోండి. మనం కూడా ఏ గుంటూరులోనో ఉండి పిల్లలను చదివించుకో వచ్చు" అన్నది.

గుంటూరులోనో మరొక బస్తీలోనో ఉండి పిల్లల్ని చదివించుకొంటే బాగానే ఉంటుంది. కాని ఈ గొడ్డూ గోడా పొలం పుట్రా వదిలించుకోవట మెలా? స్థిరాస్తిని పూర్తిగా అమ్మి వేయటం తన కిష్టం లేదు. అదీకాక ఇక్కడ చెప్పు చేతల్లో ఉన్నట్లు బస్తీలలో ఈ పిల్లలు ఉంటారని నమ్మకం లేదు. బస్తీ కాపురం పెడితే సినిమాలు షికార్లు మరిగి వీళ్ళు చదువుకు మంగళం పాడుతారేమో! వ్యవసాయం మానేసి తనక్కడ చేసే పాటే ముంటుంది? గోళ్ళు గిల్లుకుంటూ కూర్చోవటం తన వల్ల కానిపని. ఎన్నివిధాల ఆలోచించినా వ్యవసాయం మానేసి బస్తీకి వెళ్ళటం బాగనిపించ లేదు కోటయ్య గారికి.

అయితే వ్యవసాయం చేయటం, చేయించటం కూడా తలనొప్పిగానే ఉంటోంది. కొన్నాళ్ళ నుండి కోటయ్య గారికి. ఇదివరలో మసక ఉండగానే లేచి వచ్చి ఒళ్ళు దాచుకోకుండా పని చేసే పనివాళ్ళు ఈ నాడు పొద్దు బారెడెక్కిన తర్వాత గాని పనిలోకి రావటం లేదు. ఆ చేసే పని కూడా ఒళ్ళు వంచి చేయటం లేదు. గదమాయించి చేయించుకొనే రోజులు పోయి బ్రతిమిలాడి చేయించుకోవలసిన కాలం వచ్చింది. పని వాళ్ళ కిచ్చే జీతాలతో, కూలితో పాటు వాళ్ళ జీవితాలు కూడా మెరుగైనాయి. అయితే, ఇదివరలో ఉన్న రైతు – కూలి అనుబంధం ఆప్యాయత మాత్రం క్రమంగ తగ్గిపోతున్నాయి. ఎవరికి వారే యమునాతీరేలా అయిపోతున్నారు. పల్లెటూరి జనం కూడా. పనివాళ్ళ కష్టసుఖాలతో రైతుకు, రైతు లాభనష్టాలతో పనివాళ్ళకు నిమిత్తం లేకుండా పోతోంది. సెంటో కుంటో పొలం సంపాదించుకొని ఒకటో రెండో పశువులను మేపుకుంటూ స్వతంత్ర జీవన సోపానాల నెక్కుతూ వ్యవసాయదారులౌతున్నారు వ్యవసాయ కార్మికులు. పాలేర్లు దొరకక, ఉన్న పశువులను సంబాళించలేక క్రమంగా తగ్గించుకొంటూ, కన్న ఒకరిద్దరు పిల్లల్ని బాగా చదివించి ఉద్యోగస్థుల్ని చేయాలనే కోరికతో కులవృత్తియైన వ్యవసాయాన్ని నేర్వక పోవటంతో చేతి కింద మనిషి కరువై సతమత మౌతూ, పెరిగిన వ్యసాయపు ఖర్చులకు తగ్గట్టుగా ఉత్పత్తుల్ని అమ్మక, లాభసాటి కాని వ్యవసాయంతో విసుగు చెందుతూ నానాటికి తీసికట్టుగా తయారైంది సాధారణ రైతు పరిస్థితి. ఇంత హంగామాతో పని లేకుండా, కుటుంబాన్ని ఇంతకన్నా బాగా పోషించుకోగలిగే వృత్తి కోసం ఆలోచిస్తూ అర్రులు చాస్తున్నారు. క్రమంగా పట్టణాలకు ఎగబ్రాకుతున్నారు.

కుప్పలు వేసి 20 రోజులు కావస్తోంది. కల్లాలు ఆరి, బళ్ళదారులు సాగి నూర్పిళ్ళు బాగానే సాగుతున్నాయి. తన కుప్పలు కూడా నూర్చాలని వారం రోజుల నుండి ప్రయత్నిస్తున్నాడు కోటయ్య గారు. 'మా స్వంతం చేసుకుంటున్నా'మని, 'బదులు కెల్తున్నా'మని, 'ఫలానా వారి పనిలో ఇరుక్కుపోయాం రెండు రోజులాగండి' అని రకరకాలుగా చెప్తున్నారు పనివాళ్ళు. చివరకు నలుగురు మనుషులతో నిన్ననే ప్రారంభించాడు నూర్పిడి. ఇవాళ ఇంకో ఇద్దరు రావటంతో పని చురుగ్గా సాగుతోంది.

కోటయ్యగారు భోజనం చేసి పైపంచ తలకు చుట్టి భుజాన ఉతికిన దుప్పటి వేసుకొని పొలం బయలు దేరేసరికి చంద్రుడు పడమటి దిక్కుకు



చెదరినట్లు కన్పించలేదు.

రోజులు మారిపోయి ఈ నాడు పల్లెటూళ్ళలో కట్టుబాట్లు లేక దొంగతనాలు ఎక్కువై పొలాన కాపలాలు పెరిగిపోయాయి గాని, తన చిన్నప్పుడు తాతగారు చెప్పేవారు – ఆయన వ్యవసాయం చేసినన్నాళ్ళు ఏ నాడూ పొలాన వడ్లరాశి దగ్గర కాపలా పడుకోలేదని. ఏ రోజు కారోజు కొట్టిన వడ్లు రాశి చేసి దాని మీద అక్కడక్కడ పేడ ముద్దలు పెట్టి వాటి మీద చెక్క అచ్చులో చెక్కి ఉన్న 'శ్రీరామ' అనే అక్షరాలు ముద్రించి గడ్డి కప్పించి వెళ్ళేవారట మళ్ళీ తెల్లవారు ఝామున రావటమే. రాత్రి కాపలాకు ఎవరో ఒక జీతగాడు వచ్చి ఉండేవాడట. ఆ రోజుల లాంటివి. తన తండ్రి హయాములో ఆయన జాము ప్రొద్దు పోయే దాక కుప్ప దగ్గరే ఉండి అప్పుడు ఇంటికి వచ్చి భోంచేసి ఒక కునుకు తీసి మళ్ళీ ఏ అర్ధరాత్రి దాటాకో కుప్ప దగ్గరకు వెళ్ళేవాడు.

ఈ రోజున వెయి కళ్ళతో కాపలా కాస్తుంటేనే ఏదో ఒక వేళన కన్ను గప్పి దొంగతనాలు చేస్తున్నారు. ఇక కాపలాగా పూర్తిగా జీతగాళ్ళను పడుకో బెడితే తెల్లవారేసరికి రాశి సగమై పోతుంది. అందులో అనుమానమే లేదు. అసలు సంజ కాపలాగా



జారాడు. వెన్నెల పల్చగా ఉంది. ఆకాశం నిర్మలంగా ఉంది. ఊరు దాటి డొంక చేరేసరికి చలి అనిపించి దుప్పటి తీసి భుజాల నిండా కప్పుకొని చకచక నడిచి కుప్ప దగ్గరకు చేరాడు.

కోటయ్య గారు రావటాన్ని గమనిస్తున్న వీరయ్య ఆయన కల్లాంలోకి రాగానే 'నే వెళ్తున్నానండి' అంటూ బయలుదేరాడు. 'సరే పద! బాగా మసకుండగానే లేచి రండి' అని అతడ్ని హెచ్చరించారు కోటయ్యగారు. 'అట్టాగే' అంటూ వెళ్ళిపోయాడు వీరయ్య.

కొట్టిన వడ్ల రాశి చుట్టూ ఒకసారి తిరిగి చూచారు కోటయ్య గారు. రాశి మీద కప్పిన గడ్డి

వీరయ్యను ఉంచి వస్తేనే తన మనసులో పీకుతుంటుంది. ఆఘమేఘాల మీద ఇంటికి వెళ్ళి స్నానం, భోజనం పూర్తి చేసుకొని తిరిగి కుప్ప వగ్గరకు వచ్చే దాకా మనసుకు కుదురుబాటు ఉండదు. వీరయ్య తన చిన్ననాటి నుంచి తన ఇంట్లో పని చేస్తున్న వాడే. తన ఇంట్లో మనిషిగా తిరుగుతున్న వాడే. అయినా సరే! రోజులు గడుస్తున్న కొద్దీ అతని మీద కూడా ఇది వరకటి నమ్మకం, భర్వాసా తనకీ నాడు లేవు. అయితే అది తన మనసులోని విషయమే. తన ఒక్కడి అంచనాయే.

కోటయ్యగారి ఆలోచనల్ని ఒక ఆవలింత వచ్చి ఆపేసింది. దాంతో ఆయన బండి క్రింద పక్కగా అమర్చిన గడ్డిని సరి చేసుకొని చేతికర్రను, టార్చి లైటును అందుబాటులో ఉంచుకొని, గుడారంగా ఏర్పాటు చేసుకున్న బండి క్రింద అమర్చిన వరిగడ్డి పానుపు మీద దుప్పటి వేసుకొని వడ్ల దాని వైపుకు తల పెట్టుకొని పడుకున్నాడు.

చాల సేపటి వరకు ఆయన మెలకువగానే ఉన్నాడు. పడమటి చేలో తాటి చెట్ల వెనక్కి చంద్రుడు జారుకుంటున్నప్పుడు, వాతావరణంలో చలిగాలి ముదురుతున్నప్పుడు, మెడ దాకా దుప్పటి కప్పుకున్నాక ఆయనకు కునుకు పట్టింది. ప్రొద్దు పొడవక ముందు నుంచి నిశిరేత్రి దాకా మేల్కొన్న మనసుకు, పాటుపడిన శరీరానికి విశ్రాంతి దొరికింది.

ఉన్నట్టుండి మెలకువ వచ్చింది కోటయ్యగారికి. అది పూర్తి నిద్రా కాదు పూర్తి మెలకువా కాదు అరనిద్ర. అరమెలకువ మనసుకు ఏవో కొన్ని మాటలు విన్పిస్తున్నాయి.

"ఒరేయ్! యీరాయ్. మీ దొర లేత్తాడేమోరోయ్ మన పని అయిపో వచ్చింది. నాయాల్ది కదిలేత్తె ఆ చాకలి బండ నెత్తి నెయ్' ఎవరిదిదో గుసగుస.

కోటయ్యగారి అరనిద్ర కరెంటు పోయినట్టు పోయింది. ఆలోచనలకు కరెంటు వచ్చింది. తను కదిలేత్తె తన నెత్తిన చాకలిబండ వేసి తల చితగ్గొట్టే దానికి తయారుగా వీరయ్య ఉన్నాడని, వాళ్ళ ముఠా తన వడ్ల రాశిని దోచుకుంటున్నారని ఆయన కర్థమైంది. తను లేస్తే వీరయ్య వంటి వాళ్ళకు నలుగురికి సమాధానం చెప్పగలడు. ఆ దమ్ము తనకుంది. కాని లేచేదెలా? బండి క్రింద పడుకోవటంతో బందీ అయినట్లే అయింది. అదే బయట అయితే మెరుపు తీగలా జారిపోయి వాళ్ళకు పిడుగు పాటై ఉండేవాడు. ఆయన కేం చేయటానికి తోచటం లేదు. తొందరపాటు పనికి రాదని మాత్రం గ్రహించాడు. రాశిలోని వడ్లు గోతాలలోకి ఎత్తే మోత, మధ్య మధ్యలో వాళ్ళ గుసగుసలు వినిపిస్తున్నాయి.

'కానీండవా. యీ బండ నింత సే పెత్తి పట్టుకోవాలంటే చేతులు పోతున్నయ్' అంటున్నాడు వీరయ్య మెల్లిగా.

'అయిపోయింది లేరా యీరాయ్ నేనీగడ్డి సరిచేసి యీ మూటిత్తు కొత్త గాని ఓరి సత్తిగా నువ్వా మూటిత్తుకొని నాంచారి వాళ్ళనకాల పోరా!' అంటున్నాడు రత్తం.

రెండు నిమిషాలు రెండు యుగాలుగా గడిచాయి కోటయ్యగారికి. అంతా అయిపోయింది కాబోలు 'రారా ఎల్దాం' అంటున్నాడు రత్తం. వీరయ్య తన దగ్గర నుండి వెళ్ళిన అలికిడి అయింది. ఇంకొక్క నిమిషం అలాగే పడుకొన్నాడు.

కోటయ్య గారికి ఎంతో సిగ్గుగా ఉంది. అవమానంగా ఉంది. తన మీద తనకే అసహ్యం వేస్తోంది. 'ఈ బ్రతుకు బ్రతికెందుకు' అది అనుకొన్నాడు. తన పని పాటలలో తిరిగే వాళ్ళే తనంటే ఎంతో అభిమానంగా ఉండేవాళ్ళే ఈ రోజున తన వడ్ల రాశిని అవసరమైతే తన ప్రాణాన్ని కూడా తీసే దానికి సిద్ధపడివచ్చి. దోచుకు వెళుతున్నారంటే రోజు లిలా మారిపోతున్నాయో ఊహించుకోటానికే భయంగా ఉంది. ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మకూడదో అర్థం కావటం లేదు. అన్నిటికీ మించి ఏ వడ్ల రాశి కోసం తను కాపలాగా వచ్చి పడుకొన్నాడో దానినే దోచుకు వెళుతుంటే ఏమీ చేయలేని తన నిస్సహాయ స్థితిని తలుచుకొంటే ఆ అవమానాన్ని చేతకాని తనాన్ని భరించటం కన్న ప్రాణాన్ని వదలటం సుఖమనిపిస్తోంది. కష్టపడి సంపాదించుకోవటం సమస్య కానేకాదు. సంపాదించుకొన్న దాన్ని దోపిడీకి గురి కాకుండా కాపాడుకోవటమే సమస్య అయిందీ నాడు. దోచుకు పోయింది ఎవడో బయటి వాడైనా అదొకరకం. వాళ్ళు నిన్న తన నూర్పిడిలోకి వచ్చిన వాళ్ళే తెల్లవారి మళ్ళీ వచ్చే వాళ్ళే చిన్నతనం నుంచి తనకు పరిచయమైన వాళ్ళే.

ఇది వరలో దొంగలుగా ముద్రపడని వీళ్ళు ఈ నాడు బరి తెగించి దొంగలయ్యారు. ఇది వరలో పూట గడవటానికి ఎన్నో బాధలు పడిన రోజుల్లో ఎంతో నిజాయతీగా నిప్పుగా బ్రతికారు ఉన్న నాడు తిని లేనినాడు పస్తులున్నారు. కాని దొంగలనిపించుకోలేదు. వాళ్ళ జీవితాలు చెప్పుకోదగినంతగా మెరుగైన ఈనాడు వాళ్ళ బుద్ధులు వక్రిస్తున్నాయి. ఆలోచనలు పెడదారిన నడుస్తున్నాయి. ముందు ముందు ఎలా ఉంటుందో.

చేసినంత సేపు వ్యాపారం చేసుకొని తర్వాత భద్రంగా తాళం వేసుకొని వచ్చే దుకాణం కాదు వ్యవసాయం. పండిన పంట, కాసిన కాయ ఇంటికి చేర్చుకొని భద్రపరచుకొనే దాకా ఎన్నో రాత్రింబగళ్ళు అవి చేల మీద అందరికీ అందుబాటులోనే ఉంటాయి. ఊరు కట్టుబాట్లు, వ్యక్తుల్లో నిజాయితీనే వాటిని కాపాడుతుంటాయి. అవి మంట గలిసిపోతే వ్యవసాయం బజారు పాలయినట్లే. వ్యవసాయం చేసే రోజులు, చేయించే రోజులు పోయినట్లే.

దీర్ఘంగా ఒక్క నిట్టూర్పు విడిచి లేచారు కోటయ్యగారు. ఆకాశంలో చుక్కలు నిక్కినిక్కి చూస్తూ తనను వెక్కిరిస్తున్నాయి. వీరయ్య వాళ్ళపాటికి మురుగు కాల్వ వెంబడి ఇళ్ళకు చేరుతూ ఉంటారు అనుకొంటూ టార్చిలైటు తీసుకొని రాశి వైపు చూచారు. ఒక పక్కన చిక్కిరి బిక్కిరిగా పడేసి ఉంది గడ్డి. దాన్ని తీసి చూచాడు. నాలుగు బస్తాల వరకు రాశి బొర్రె పడి ఉంది.

నాలుగు బస్తాల ధాన్యం నష్టపోయిన దానికి కోటయ్య గారికి బాధగాలేదు కాని అవి నష్టపడిన తీరుకు ఆయనకు బాధగానే కాదు అవమానంగా


త్వరలో ప్రారంభం
కొత్త సీరియల్
మరో మలుపు
రచన
దేవినేని ఉష

# శ్రీరాముని ధర్మపరాయణత




తండ్రి ఆజ్ఞను అనుసరించి వనవాసానికి బయలుదేరిన శ్రీరాముడు సతీసోదరులతో గంగా తీరాన్ని చేరాడు. అక్కడ గుహుడు సంగతి నంతా గ్రహించి, తమ పల్లెలోనే ఉండవలెనని శ్రీరాముని ప్రార్థించగా "వనవాసం చెయ్యడమే నా ధర్మం. పట్నంలో గాని, పల్లెలో గాని నివసించరాదు. అడవిలోనూ, పర్వత గుహల్లోనూ మాత్రం నివసించాలి" అని చెప్తూ చిత్రకూట పర్వతానికి వెళ్ళిపోయాడు.

భరతుడక్కడికి తన బలగంతో వచ్చి "సోదరా! నాకు తండ్రి గారిచ్చిన రాజ్యం నీకు నేను సమర్పిస్తున్నాను. నీవు స్వీకరించాలి" అని మరీ మరీ ప్రార్థించాడు. "పధ్నాలుగేళ్ల వనవాసం ముగిస్తే తప్ప రాజ్య స్వీకరణ ప్రసక్తి లే"దని గట్టిగా చెప్పాడు. తుదకు భరతుని ప్రార్థనపై తన పాదుకల నిచ్చాడు. అలా యిస్తూ "తమ్ముడూ! అపరాధులనూ, చోరులనూ కనిపెట్టి పట్టుకొనుటయే రాజభటులవిధి. శిక్షించే అధికారము ప్రభువునకూ, ఆయనచే నియమించబడ్డ రాజ పురుషులకూ మాత్రమే ఉంటుంది.నేను వనవాసం చేస్తున్నప్పుడు తపోనిధులైన మునులను బాధించే దుష్టులనూ, అపరాధులనూ శిక్షించవలసి ఉన్నది. నన్నొక రాజపురుషునిగా భావించి, ఆ శిక్షించే అధికారం నాకిస్తే చాలు" అని అన్నాడు. భరతుడు పరమానందంతో ఆ అధికారాన్ని ఇచ్చాడు. అందువల్లనే శ్రీరాముడు దుష్టరాక్షసులను సంహరించడం జరిగింది.

వానరరాజైన వాలి నిష్కారణంగా తమ్ముడు సుగ్రీవుణ్ణి చంపదలచాడు. అతని భార్యను అపహరించాడు. సుగ్రీవుడి తన ఆప్తులతో కూడా వాలి చేరరాని ఋశ్యమూక పర్వతానికి పారిపోయాడు. సుగ్రీవునితో మైత్రి నెరపిన శ్రీరాముడు – అపరాధి అయిన వారిని చంపినప్పుడు వాలి "అపరాధిననని నన్ను నీవు చంపుతున్నావు. రాజుకూ, రాజపురుషునికీ మాత్రమే శిక్షించే అధికారం ఉన్నది. నీకు లేదు" అన్నాడు. శ్రీరాముడు "ఈ ప్రాంతం భరతుని రాజ్యంలో నిది. నేనాతనిచే నియమించబడిన రాజపురుషడను. నాకు అపరాధులను శిక్షించే అధికారం ఉన్నది." అని సమాధానం చెప్పి నిరుత్తరుణ్ణి చేశాడు.

ఇతరుల వల్ల అపవాదు రాకుండా ఉండడానికే దివ్య నామంతో విధించబడిన కఠిన పరీక్షల్లో ఒకటైన అగ్ని దివ్యం వల్ల – జానకి పరిశుద్ధురాలని వెల్లడించడం కూడా అతని ధర్మ పరాయణతకు ఉదాహరణం!

– బులుసు వేంకటరమణయ్య

లజ్జగా ఉంది. దోపిడీ చేసిన వాళ్ళు కొత్త వాళ్ళయ్యుంటే ఈ పాటికి తను వాళ్ళను వెంటాడి గొడవ చేసేవాడే. కాని, వాళ్ళు తెల్లవారి లేస్తే తన పనిలో తన ఇంట్లో తిరిగే వాళ్ళవటం ఆయనను కట్టి పడేసినట్టు చేస్తోంది. ఇన్ని సంవత్సరాలు తమ మధ్య ఉన్న అనుబంధాన్ని ఈ చిన్న పని చేసే సమయంలో వాళ్ళు ఆలోచించ లేకపోషచ్చు. కాని తనకై తాను ఆ అనుబంధానికి ఇనుప తెర వేయలేడు.

జరిగిన సంఘటన ఊళ్ళో చెప్పకూడదనుకొని బొత్రపడిన వడ్లరాశిని సరిదిద్ది మళ్ళీ గడ్డిని సరిగాకప్పాడు ఆయన మనసులో ఆలోచనలు సముద్ర తరంగాల్లై ఎద తెరపి లేకుండా సాగుతూనే ఉన్నాయి. కుప్ప మీద కూర్చుని ఆకాశం వైపు చూచాడు. అది వేల కళ్ళతో తనను వెక్కిరిస్తుంటే అటు చూడలేక మళ్ళీ బండి క్రిందకు చేరి పడుకున్నాడు. ఆలోచనలతో అలసిపోయిన మనసు అతనికి తెలియకుండానే నిద్రలో పడింది.

'కోటయ్యగారూ!' అన్న పిలుపుతో ఉలికి పడి లేచారు కోటయ్యగారు 'ఆ' అంటూ.

'లెగండి! తెల్లారి పోతోంది' గోసెబిగిస్తూ అంటున్నాడు వీరయ్య.

కోటయ్య గారు లేచి కూర్చున్నాడు. ఆయనకు వీరయ్య మాటలలో కాని, ప్రవర్తనలో కాని క్రొత్తదనం కన్పించలేదు. ఏ మాత్రం బెరుకు లేక కుప్ప దగ్గరకు వెళ్ళి మోపులు తెస్తూ మిగిలిన వాళ్ళను కూడా పిలుస్తున్నాడు వీరయ్య. వాళ్ళూ రోజాటి లాగానే ఉన్నారు. రోజు మాట్లాడినట్లే మాట్లాడుతున్నారు. రాత్రి జరిగింది నిజమా కలా అని అనిపించింది కోటయ్య గారికి.

'చూస్తారేం! కానియ్యండి. రాశి మీద గడ్డి లాగు రత్తం!' లేస్తూ పని పురమాయించారు కోటయ్య గారు. రాశి మీద గడ్డి లాగి కుప్ప దగ్గరకు వెళ్ళాడు రత్తం.

కోటయ్య గారు రాశి చుట్టూ కలయ చూచారు. నిండుగా కాక బహుళ తదియ నాటి చందమామలా ఉంది రాశి.

దాన్ని గమనించి కూడా ఆ విషయమే ప్రస్తావించని వీరయ్య వాళ్ళ మనసుల లోతుల్ని కోటయ్యగారి ఆలోచనలు అంచనా వేయలేక పోయాయి. □